# స్త్రీ

గోవిందరాజు సీతాదేవి

సాయంకాలం ఆరుగంటలు కావస్తోంది

భాగ్యనగరం విద్యుద్దీపాలతో వెలిగిపోతూ వుంది. సిటీబస్సులూ, ఆటోలూ, రిక్షాలూ నిర్విరామంగా తిరుగుతున్నాయి జనం హడావుడిగా వెడుతూ వస్తూవున్నారు ఎర్రమంజిల్ కాలనీకి పంజగుట్ట పోలీస్ స్టేషన్‌కి మధ్యలో వున్న ఆర్థోపెడిక్ హాస్పిటల్ మెయిన్‌గేటుకి కుడిపక్కగా వున్న పుస్తకాల షాపులో అన్నిరకాల వార, మాసపత్రికలూ, సినీమా పత్రికలూ ఆర్చీలు ఆర్చీలుగా కట్టబడి వున్నాయి.

బియ్యే ఫైనలియర్ చదువుతూన్న ఇరవై యేళ్ళ అనిత ప్రతిరోజూ ఈ షాపుకి వస్తూ వుంటుంది తను కావాలనుకున్న పత్రిక తీసుకుని వెళ్ళిపోతూవుంటుంది. ఈరోజూ అలాగే వచ్చింది. తనలానే పత్రికలకోసం వచ్చే అమ్మాయిలను చూస్తూ కాస్సేపు అక్కడ నిల్చుని కాలక్షేపం చేయటం అనితకి అలవాటు. ఈ అలవాటు పొరబాటు అయి యింకాస్సేపు నిల్చుంది. తర్వాత తనకి కావల్సిన ఫిల్మ్

ప్లేట్ తీసుకుని షాపు యజమానికి యిచ్చేసి దినపత్రికలుగా పేర్చిన 'సితారా' పేజీలు గాలికి రెపరెపలాడుతూంటే ఆగి అటూ ఇటూ తిప్పి చూడసాగింది.

"మంచి కవ్ర గొన్నడి! కొంగున కట్టింది! బాడీ అంతా కన్పిస్తోందీ" వెనకనించి పాటలా రెండు గొంతులు వినీ వినిపించనట్లుగా వినిపిస్తున్నాయి. టక్కున తలతిప్పి చూసింది. ఇరవై యేళ్ళ కుర్రాళ్ళు యిద్దరు ఒకరి భుజాల మీద ఒకరు చేతు వేసుకుని ఉన్నగా వూగుతూ పాడుతూ అనిత వెనక్కి తిరిగి చూసేసరికి పాట ఆపేసి పత్రికలు చూడసాగారు. ఒకడు లావుగా పొట్టిగా వున్నాడు. ఒకడు సన్నగా పొడుగ్గా వున్నాడు. చదువుకుంటూన్న కుర్రాళ్ళలానే వున్నారు. ఈ యిద్దరు కుర్రాళ్ళు అనితని యేడిపించటం ఈ రోజు కొత్తకాదు. దాదాపు వారం రోజులుగా సాగుతూనేవుంది. షాపు యజమాని వీళ్ళను గమనిస్తూ కూడా బుద్ధిమంతుల్లా నిలబడటం అతను తన పనిలో హడావుడిగా వున్నప్పుడు యికిలిస్తూ సకిలిస్తూ రకరకాల వేషాలు వెయ్యటం పాటలు పాడటం కొంతదూరం వరకూ వెంబడించి రావటం జరుగుతూనే వుంది. వీళ్ళ చేష్టలకి అనితకి బుస్సున కోపం వస్తూనేవుంది. అయినా తనని తాను నిగ్రహించుకుని వెళ్ళిపోతూవుంది. అలాగే ఈ రోజూ వాళ్ళని కొరకొరా చూసి తిరిగి సితారా చూడసాగింది. ఓ నిమిషం నిశ్శబ్దం తర్వాత మళ్ళీ పాట ప్రారంభమైంది.

"చుడ సక్కని... సిన్నదీ..."

అనితకి ఈ రోజు యెందుకో చాలా చికాకుగా వుంది. శాంతం తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నా బుస్సున కోపం వస్తోంది.

వెధవలు, గాడిదలు, మూర్ఖులు, రాస్కెల్స్... ఈ మగ వెధవలకి బొత్తిగా బుద్ధి వుండదు. వయసులో వున్న ఆడపిల్ల కన్పిస్తే చాలు.... యేదో ఒకటి అంటూ యేడిపిస్తూ వెంటపడటం అంటురోగంలా వ్యాపిస్తోంది. అనుకుని పళ్ళు కొరుక్కుంది.

నాలుగు రోజుల క్రితం కూడా యిలాగే కోపం వచ్చినా అణచుకుని ఓ స్నేహితురాలిని సలహా అడిగింది. ఆ అమ్మాయి అనితని శాంతపరుస్తూ అంది "అనితా! యేనుగు దారిన వెళుతుంటే పూరకుక్కలు అరుస్తూ వుంటాయి. అయినా ఏనుగు అదరూ బెదరూ లేకుండా అలా వెళ్ళిపోతూనే వుంటుంది. నువ్వూ వాళ్ళ వైపు చూడకు. పాటలు పాడీ పాడీ నోరు నొప్పెట్టి వాళ్ళే పోతారు" అంది మేరీ.

"ఇదే వుత్తమమైన మార్గం" అనుకుని మేరీ సలహాని అక్షరాలా పాటించటానికి ప్రయత్నిస్తోంది కానీ ఈరోజు కోపాన్ని ఆపుకోలేకపోతోంది.

చీకటి పడుతూన్నది కూడా త్వరగా ఇంటికి వెళ్ళటం మంచిది అనుకొని పత్రిక వదిలి ఇంటిముఖం పట్టింది. మెయిన్‌రోడ్డు వెంట కొంతదూరం నడిచి ఓ చిన్న సందులోకి మళ్ళింది. అనిత వాళ్ళ కొత్త యిల్లు లోపలగా వుంటుంది. చుట్టూ యిళ్ళులేవు. యిప్పుడిప్పుడే ఒకటి రెండు యిళ్ళు కట్టే ప్రయత్నంలో పునాదులు తీసినవీ సగం తీస్తున్నవీ వున్నాయి.

అనిత యిక్కడివరకూ వచ్చింది. రోడ్డు లైట్లు వెలగటంలేదు. అందువల్ల చుట్టూ చీకటిగా వుంది. ఆ దారి వెంట యెవరూ నడవటం లేదు.

"అమ్మయ్య వాళ్ళు వెళ్ళిపోయినట్లున్నారు. యింక ఫర్లేదు" అనుకుని అలవాటు అయిన దారి వెంట వేగంగా నడవసాగింది. కొంత దూరం నడవకముందే ఆ కుర్రాళ్ళు యిద్దరూ యెటునించి వచ్చారో దారికి అడ్డంగా నిల్చుండిపోయారు. ఇహిహీ అంటూ ఇకిలించసాగారు.

అనిత ఆశ్చర్యపోయింది క్షణం.

అనితా! యెన్నాళ్ళిలా నీ చుట్టూ తిరగటం .... యెన్నాళ్ళు మాట్లాడవు ... యెన్నాళ్ళిలా ఏడిపిస్తావు ... నిన్నే మేమిద్దరం గాఢంగా ప్రేమించాం····నువ్వా



..అంటూ పొట్టివాడు మరీ దగ్గరికి వచ్చే ‌డు.

"అనితా నీ జాకెట్ మీద గొంగళి పురుగు ‌ాకు .... తోంది ... తీసేస్తా .... వు ‌డు" ‌క్కగా వున్నవాడు చేత్తో తీయబోతున్నట్లు ‌టిస్తూ చెయ్యివేశాడు.

అనితకి ఆగ్రహం ముంచుకు వచ్చింది. ‌ముఖం ఎర్రబడిపోయింది ఆవేశంతో. క్షణం ‌గ్రహంగా నిలబడిపోయింది.

"రాస్కెల్ చెయ్యి వేస్తావురా!" అంటూ ‌కే ఒక్క దెబ్బ కొట్టింది.

"బాబోయ్ చచ్చాను ... దేవుడా చచ్చాను" అంటూ వెనక్కి వెళ్ళబోయి ఆ క్రితరోజు ‌కుర్సిన వాన నీళ్ళతో నిండిన పునాదిగోతిలో పడిపోయాడు యిది చూసిన రెండో వాడికి ‌పౌరుషం ముంచుకొచ్చింది

"యేయ్ నీకెంత పొగరే ఆడదానివి యేడుస్తూ కూలబడక మాకే యెదురు తిరుగు తావా! చూడు నిన్ను యేంచేస్తానో! నిన్నేం చేసినా నీకు దిక్కెవరో చెప్పుకో అంటూ యేదేదో వాగుతున్నాడు.

అనిత రాయిలా నిల్చుని ఓక్షణం చూసింది. వాడికి ధైర్యం వచ్చింది.

"ఇహిహీ-యేంపిల్లా గుండెజారిపోయిందా! చూటనీ యెక్కడికి జారిందో" అంటూ ముందుకు రాబోయాడు. అంతే వాడి చేతిమీద రెండే రెండు దెబ్బలు వేసింది. వాడు గూడు వూడిపోయినంతగా కెవ్వుమన్నాడు.

"బాబోయ్! నీకు 'కరాటే' వచ్చా! నా చేయి విరిగిపోయిందే. ఈ సంగతి తెలిస్తే నీ జోలికి వస్తే ఒచ్చేవాళ్ళం కాము. నువ్వు ఆడదానివి కావు రాక్షసివి, లంకిణీ, దెయ్యానివి" అంటూ వాగుతూండే వరకే రెండు తగలనిచ్చింది. వాడు "బాబోయ్ చచ్చాను" అంటూ వెనక్కి తిరిగి చూడకుండా పారిపోయాడు. పునాదిగోతిలో పడ్డ వాడు పైకి రావటానికి ప్రయత్నిస్తూ తడిమట్టి జారి బురదనీళ్ళలో మునుగుతూ తేలు తు ‌న్నా.

"చావు వెధవా, నీలా టివాళ్ళకి ఈ శాస్తి కూడా చాలదు. తుపుక్కున వాడి ముఖాన వుమ్మేసింది. వెనకనించి వస్తూన్న ముసలి మేష్టారు వస్తూ పలకరించారు. (అనిత వాళ్ళ ఇంట్లోనే అద్దెకున్నారు ఆయన).


"అనితా! చీకట్లో యెక్కడినించమ్మా వస్తూన్నావూ! యెవడా వెధవ వగరుస్తూ పారి పోతున్నాడూ! అదేమిటి నీ ముఖం అలా అయిపోయిందమ్మా! ఆ గాడిద సన్నాసి ఏమన్నా అనలేదుగదా!" ఆతురతగా అడిగారు మాష్టారు.

జరిగిన విషయం అంతా మూడు ముక్కల్లో చెప్పేసింది అనిత అంతా విన్నారు.

"ఆ"....ఆశ్చర్యంగా చూడసాగారు.

"మాష్టారూ మీరు ఓసారి నాతో ‌అన్న మాటలు నా చెవుల్లో యిప్పుడు ప్రతిధ్వనిస్తూ న్నాయి. అవేవ ‌ంటే"-అనితా తోడేళ్లూ, గుంట నక్కలూ, నరరూపరాక్షసులలాంటి మగాళ్లు నిండివున్న నేటి సమాజంలో స్త్రీకి రక్షణ లేదమ్మా. ఈ రక్షణ 'లేదు' 'లేదు' 'కావాలి' 'కావాలి' అంటూ వూరేగింపులూ మీటింగులూ అర్థింపులూ చేస్తే వచ్చే రక్షణ యెందరిని రక్షించగల్గుతుంది! ఈ సృష్టిలో ప్రతి ప్రాణీ తనని తను రక్షించుకోవల్సిన అవసరమే వస్తే ప్రాణాలు ఒడ్డి పోరాడు తుంది. కానీ స్త్రీ యేం చేస్తోంది? తను అబల. ఓ మగాడొచ్చి రక్షించాలని వాపోతుందే తప్ప మరేం చెయ్యటం ‌లేదు. ఇది పిచ్చితనం అనితా! ఈకాలంలోని స్త్రీకి పిరికితనం లేదు. అవసరం ‌పడితే తనని తను రక్షించుకునే ప్రయత్నంలో కొంత శిక్షణ పొందవల్సిన అవసరం యెంతో వుందమ్మా ఇందుకు చాలా మార్గాలువుంటాయి. కరాటే, వగైరా వగైరా. అది నువ్వు నేర్చుకో" అంటూ ప్రోత్సహించా రానాడు. అదెంతో వుపకరించిందీనాడు. మాష్టారూ మీకు కృతజ్ఞతలు యెలా చెప్పాలో అర్థం కావటం లేదు".

"పిచ్చితల్లీ నాకు కృతజ్ఞతలెందుకమ్మా. నువ్వు పిరికి మొఖం వెయ్యకుండా ధైర్యంగా నిలబడ్డందుకు గర్వంగా వుంది. అయితే




ఆ దుర్మార్గుల్ని తరిమి కొట్టానుకదా అని నువ్వు బేఫర్వాగా వుండకూడదు."

"యేం చెయ్యమంటారు చెప్పండి"

"అనితా మన చుట్టూ వున్న సమాజాన్ని చూస్తే ఓ సత్యం అర్థమవుతుంది. చూడూ తప్పు చేసిన యెందరోన్నో పట్టి బంధించి న్యాయస్థానానికి అప్పగిస్తున్నారు. పోలీసులు న్యాయస్థానం వారి వారి కేసులని విచారించి చట్టం ప్రకారం శిక్ష విధిస్తోంది. అయితే ఈ శిక్షలు అనుభవించిన ప్రతి ముద్దాయీ తను చేసిన తప్పుకి పరివర్తన చెందుతున్నాడా? లేదు. నూటికి యెనభైమంది తెల్సుకోవటం లేదు. పైగా శిక్షవిధించిన న్యాయాధికారిమీద పగబడుతున్నాడు! వీలు చిక్కితే హత మారుస్తున్నాడు. ఇలా యెందుకు జరుగుతూన్నది? ఇలాంటి మనషులే సమాజానికో 'బెడద'గా తయారైనారు. వీళ్ళని యెవరు మార్చగలరు? మార్చుకోవాలంటే మనిషి మనిషికీ చదవూ సంస్కారం కావాలి. యిది వున్న మనిషి తప్పు చెయ్యడు, తెలియక చేసినా పశ్చాత్తాపపడతాడు. మరోసారి తప్పు చెయ్యడు. పురుషులలో యిలాంటి పరివర్తన కల్గినాడు గానీ స్త్రీకి రక్షణలేదు. ఆ కాలం వచ్చే వరకూ స్త్రీ తనని తను రక్షించుకునే ప్రయత్నంలో వుండితీరాలమ్మా"

ముసలాయన ఆయాసపడుతూ పడుతూ చెప్పిముగించాడు

"మేష్టారూ మీరు చెప్పింది నిజం" అని ఒత్తిపల్కింది అనిత

"ఈ కాలం ఆడపిల్లలు ధైర్యవంతులూ సూక్ష్మగ్రాహులూ అని నా నమ్మకం. సరే పొద్దుపోయింది- పదపోదాం"

అనిత భుజం ఆసరాగా చేసుకుని నడవసాగారు మాష్టారు. అనిత చీకటిలోంచి వెలుగులోకి నడవసాగింది.

✻